విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 18 నవంబరు 2025 8 పేజీలు

ముస్సిపల్ కార్మికులకు

ఇళ్లస్థలాలు కేటాయించండి

విశాలాంధ్ర-రాజమండ్రి : రాజమండ్రి పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరికీ ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు కోరారు. సోమవారం మున్సిపల్ కార్మికులతో ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో గత 20 సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులకు ▶మిగతా 2లో..

భూముల బదిలీ వేగవంతం చేయాలి

–జిల్లా కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతుల పేరున బదిలీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ సెజ్ భూములు రైతులు పేరున బదిలీ చేసే ప్రక్రియపై సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవెన్యూ, కెఎస్ఈజెడ్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సెజ్ భూముల వివరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో యు కొత్తపల్లి, తొండంగి మండలాల్లో ఎస్ఈజెడ్ లిమిటెడ్ ద్వారా 1189 ఎకరాల భూమిని 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉందన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు రెవెన్యూ, కెఎస్ఈజెడ్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సెజ్ భూములను రైతుల పేరును బదిలీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె. శ్రీరమణి, జిల్లా రిజిస్టర్ జయలక్ష్మి, పాడా పీడీ చైత్ర వర్షిణి, ఎస్ఈజెడ్ ఇన్చార్జి ఎస్డీసీ పి. వేణుగోపాలరావు, కాకినాడ సెజ్ జీఎం ఎం. శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పల్లంకుర్రు బస్సు కోసం పడిగాపులు

- అమలాపురం బస్టాండ్‌లో అధికారుల నిర్లక్ష్యం
- సమాచారంలేక ప్రయాణికుల అవస్థలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : ప్రజాసేవే మా కర్తవ్యం అంటున్న ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను పట్టించుకోవడం లేదు. అమలాపురం ఆర్టీసీ డిపో అధికారులు మాత్రం ప్రయాణికులకు సేవలు దేవుడెరుగు అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. బస్సుల సక్రమ నిర్వహణ, పర్యవేక్షణ కరువై ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. అమలాపురం-పల్లంకుర్రు రూటులో సరిపడా బస్సులు ఉండవు. ఉన్న బస్సులైనా సమయానికి తిరగవు. మరమ్మతుల పేరుతో అర్థాంతరంగా బస్సులు నిలిపివేయడంతో పల్లంకుర్రు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళలకు ప్రయోజనకరంగా ఉండి బస్సులలో రద్దీ కూడా పెరిగింది. అందుకు తగ్గట్టుగా పల్లంకుర్రు రూట్‌లో బస్సుల సంఖ్యను ఆర్టీసీ అధికారులు పెంచలేదు. ప్రస్తుతం తిరిగే బస్సులు ప్రయాణికుల అవసరాలను తీర్చలేక పోతున్నాయి. అమలాపురం-పల్లంకుర్రు రూటులో అనేక గ్రామాలు ఉన్నాయి. సరిపడా బస్సులు సమయానికి రాక ఆటోలనే ఆశ్రయించవలసి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమలాపురం బస్టాండ్లో రాత్రి 7 గంటలు దాటితే పల్లంకుర్రుకు బస్సు లేక ప్రయాణికులకు ఏడుపే వస్తుంది. రాత్రి పది గంటల వరకు బస్టాండులో వేచి ఉండి పల్లంకుర్రు బస్సు ఎక్కి వెళుతూ అనేక అవస్థలు పడుతున్నామని వారు వా పోతున్నారు. ఏ సాంకేతిక కారణంతోనైనా రాత్రి బస్సులు ఆగితే ఇక బస్టాండ్‌లోనే పడక తప్పనిసరి అవుతోంది. ముందస్తుగా ప్రకటించకుండా, ప్రత్యామ్నాయంగా బస్సు వేయకుండా తిరిగే బస్సు నిలిపి వేస్తుండ డంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ప్రయాణికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు అమలాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ నెల 16వ తేదీ ▶మిగతా 2లో..

పేదలు లబ్దిపొందేలా అవగాహన

- గృహ నిర్మాణాలకు 30లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలి
- అవినీతికి పాల్పడే సిబ్బందిపై క్రిమినల్ చర్యలు : కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు : ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ యోజన పథకం కింద అర్హులైన ప్రతి పేదవాడు లబ్దిపొందేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ్ యోజన,ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ యోజన ప్లస్ లబ్ధిదారుల వివరాల నమోదుపై తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పురపాలక సంఘాల కమిషనర్లు,గృహ నిర్మాణ శాఖ అధికార్లతో సోమవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ▶మిగతా 2లో..

సొంత స్థలం ఉంటే గృహాలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలం కలిగిన అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ గృహం మంజూరుకు త్వరపడాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం ద్వారా మంజూరు చేయనున్న గృహాలపై సంబంధిత అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా

కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇల్లు లేని పేద వర్గాల వారికి ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ్ యోజన పథకం ద్వారా గృహం మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు నవంబర్ 30 లోపుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 408 గ్రామ పంచాయ తీల్లో 429 మంది సర్వేయర్ల ద్వారా సర్వే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ▶మిగతా 2లో..

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

ఎంపీ మహేష్‌కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని చెప్పారు. సోమవారం ఏలూరులోని శాంతినగర్ ప్రాంతంలో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపి మహేష్ కుమార్ మాట్లాడారు. ఇప్పటికే ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఐదు పరిశ్రమలకు శంకుస్థాపన జరగగా రాబోయే రోజుల్లో మరో నాలుగు పరిశ్రమలు రాబోతున్నాయని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలివస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. విశాఖ సదస్సులో వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యుత్తు, విమానయాన, ఇతర రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని, వీటి వల్ల 14 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాబోతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మొత్తంగా రూ. 23 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదన్నారు. రాష్ట్రంతో పాటు, ఏలూరు జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎంపీ మహేష్ ధన్యవాదాలు తెలిపారు.

పాఠ్యాంశాలన్నీ రచయితల సాహిత్యం నుంచే

విశాలాంధ్ర-కామవరపు కోట: స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రముఖులతో ప్రసం గాలు శీర్షికన

విద్యార్థిని విద్యార్థులు ఇతర పురప్రముఖుల మధ్య కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి గ్రంథాలయ అభివృద్ధి సంఘ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి బి.ఎన్ సాగర్ ప్రసంగిస్తూ పిల్లల పాఠ్యాంశాలలో పాఠాలు, టీవీలలో సీరియల్, సినిమాలు ఇతరేతర ప్రక్రియలన్నీ ఎందరో రచయితలు వ్రాసిన రచనాలనుంచే వస్తాయని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణ విద్యావంతులు కావాలంటే పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయాలలో పిల్లలకు సంబంధించిన, ఇతర విజ్ఞానదాయకమైన పుస్తకాలను చదవడం ద్వారా మరింత విద్యావంతులవు తారని తెలిపారు. ప్రముఖ జానపద కళాకారులు, సంఘ సేవకులు టి వి ఎస్ రాజు ప్రసంగిస్తూ చరిత్ర విజ్ఞాన శాస్త్రం ఇతరేతర శాస్త్ర సాంకేతిక అంశాలను రచయితలు కళారూపాల ద్వారా రచిస్తే ఆ రచనలను స్వీకరించి ప్రజా కళాకారులు అనేక కళారూపాల ద్వారా అక్షరాస్యులకు నిరక్షరాశులకు కూడా అర్థమయ్యేలా ప్రదర్శించి సమాజానికి విజ్ఞానాన్ని అందిస్తారని అన్నారు గ్రంథాలయాధికారి టి.అరుణ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-లింగపాలెం: కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చింతలపూడి నియోజకవర్గం, లింగ పాలెం మండలం, ముడిచెర్లలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లింగ పాలెం మండల వైసీపీ అధ్యక్షులు

అన్నపనేని శాంతారావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునునూరి వెంకటేశ్వరరావు, ముడిచర్ల సర్పంచ్ రావి కొండయ్యరమాదేవి, ఎంపీటీసీ ముల్లంగి ప్రభాకర రెడ్డి, రంగాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ ముల్లంగి అబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఆవశ్యకత, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు తదితర కీలక అంశాలపై ప్రజలకు వివరించి వారి వద్ద నుంచి సంతకాలు సేకరించారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం క్రిశలిస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో బాలురు, బాలికల విభాగాలలో విశాఖపట్నం జట్టు విజేతగా నిలిచింది. రన్నర్లుగా ఈస్ట్ గోదావరి జట్టు, బాలికల

విభాగంలో రన్నర్స్‌గా వెస్ట్ గోదావరి జట్టు విజేతలుగా నిలిచారు. విజేతలకు చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే రోషన్ కుమార్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజి కల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జయరాజు, అండర్-19 గేమ్స్ ఏలూరు జిల్లా సెక్రెటరీ విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యా యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణకు సహకరించి వసతులు కల్పించిన క్రిశలిస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్లు తాడేపల్లి రాజా, క్రాంతి కుమార్, బట్టు విజయ్ లను ఎమ్మెల్యే అభినందించారు.

రెడీమేడ్ ప్రభావంతో టైలర్లకు ఇబ్బందులు

విశాలాంధ్ర - ఉంగుటూరు : రెడీమేడ్ ప్రభావంతో టైలర్ల వృత్తిలో ఇబ్బందులు వాస్తవమేనని ఏపీ రాష్ట్ర టైలర్స్ అభివృద్ధి సహకార శాఖ సమాఖ్య చైర్మన్ ఆకాశపు స్వామి అన్నారు. సోమవారం ఉంగుటూరులో ఆయన మాట్లాడారు. గత

ప్రభుత్వం టైలర్లకు ఏడాదికి రూ. 10వేలు ఇచ్చిన పథకాన్ని అమలు చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. టైలర్లను అన్ని విధాల ఆదుకునేందుకు ఆదరణ పథకం ద్వారా కుట్టు మిషన్ అందించి వారికి బ్యాంకు ద్వారా రుణాలు అందిస్తామన్నారు.

పిజిఆర్ఎస్‌కు 314 అర్జీలు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన అర్జీలను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత సమయంలోనే తక్షణ పరిష్కారం చెయ్యాలని అన్నారు. అర్జీలు పరిష్కారంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్జీలు రీ-ఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

కేటాయించండి

(1వ పేజీ తరువాయి)

ప్రత్యేక కాలనీ ఇవ్వలేదని తెలిపారు సుమారుగా వెయ్యి మందికి పైగా కార్మికులు అద్దె ఇళ్లల్లో నివసిస్తున్నారని వారి దరఖాస్తులు ఇప్పటికే జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు అందజేశామని వాటిపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదని ఆయన తెలిపారు. వెంటనే మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకంగా రెండు సెంట్లు భూమి ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేని పక్షంలో ఆవ రోడ్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య ఆధ్వర్యంలో భూ పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గమ్మ, అల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన

(1వ పేజీ తరువాయి)

ఆమె మాట్లాడుతూ నిరుపేదల సొంత ఇంటికల నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ్ యోజన,యోజన ప్లస్ పథకంలో జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకునేలా అందరిలో అవగాహన కలిగించాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టణ,గ్రామీణ పథకం కింద ఇంతవరకు 29,187 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 7781 మంది వివరాలు సర్వే చేసి పిఎంఎవై యాప్‌లో నమోదు చేసారని తెలిపారు. మిగిలిన వాటిలో అర్హులైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు కూడా ఈ నెలాఖరులోగా రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల సిబ్బంది ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. సర్వే,ఆన్లైన్ లో వెనుకబడి ఉన్న అధికారులు త్వరితగతిన లబ్ధిదారుల సర్వే,ఆన్లైన్ నమోదు వేగవంతం చేసి,ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రభుత్వులు పాల్గొన్నారు.

పడిగాపులు

(1వ పేజీ తరువాయి)

ఆదివారం రాత్రి 7 గంటలకు వెళ్లాల్సిన పల్లంకుర్రు బస్సు కోసం మహిళలు, వృద్ధులు పిల్లలతో సహా దాదాపు 30 మంది ప్రయాణికులు వేచి ఉన్నారు. రాత్రి 8.30 అయినా బస్సు రాకపోవడంతో అనుమానం వచ్చి బస్సు కోసం ఆర్టీసీ కౌంటర్లో విచారణ చేయగా ఈరోజు బస్సు బ్రేక్ డౌన్ అయింది. బస్సు రాదు. 10:00 గంటలకు పల్లం బస్సు మాత్రమే వస్తుందని తాపీగా అక్కడ సిబ్బంది చెప్పారు. దీంతో ప్రయాణికులు ఏమి చేయాలో పాలు పోక తీవ్ర ఆందోళన చెందారు. అధికారులకు చెప్పుకుందామంటే ఆదివారం రోజు అక్కడ ఎవరూ లేరు. ఆర్టీసీ అధికారులు మరమ్మత్తు వచ్చిన బస్ స్థానంలో ప్రత్యామ్నాయంగా వేరే బస్సు ఏర్పాటు చేయలేదు. కనీసం బస్సు రావడం లేదు అనే సమాచారాన్ని అక్కడ మైక్‌లోనూ ప్రకటించలేదు. దీంతో అక్కడ బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులు రాత్రి వేళ చలిలో తీవ్ర అసౌకర్యానికి గురైనా ఎవరూ పట్టించుకోలేదు. ఈ సమస్యపై ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరు స్పందించలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

ఇది ఒక్కసారి కాదు. తరచూ జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తుతున్నారు. బస్టాండ్‌లో బస్సులు ఎప్పుడు వెళ్తున్నాయో, వస్తున్నాయో పర్యవేక్షణ అంతంత మాత్రం గానే ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పల్లంకుర్రు రూటులో బస్సుల సంఖ్యను పెంచి, సక్రమంగా బస్సులు నిర్వహించి అసౌకర్యం లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గృహాలు

(1వ పేజీ తరువాయి)

తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 414 గృహాలకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈనెల 30 వరకు మాత్రమే సర్వే జరుగుతుందని, సొంత గృహం లేని అర్హులైన లబ్దిదారులు ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేయించుకోవా లన్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీ గ్రామాల్లో టముకు వేయించి సొంత స్థలం కలిగి సొంత గృహం లేని ప్రతి లబ్దిదారులు వారి పేరు రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్వీకుల ఆస్తికి సంబంధించి లబ్దిదారుల పేరున స్థలం రిజిస్ట్రేషన్ పత్రము లేనిచో ఆస్తి వివరాలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిందిగా తహసీల్దార్లను ఆదేశం చారు. ఎన్.ఆర్.జి.ఎస్ పథకంలో జాబ్‌కార్డు లేని వారికి వెంటనే జాబ్ కార్డు మంజూరు అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, తదితరులు పాల్గొనగా, వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, ఎంపీడీవోలు వర్చువల్‌గా పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - పాలకోడేరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాలకోడేరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై వక్తృత్వ పోటీలు, గ్రంథాలయాలు, వాటి ఉపయోగాలపై వ్యాచరచన పోటీలు

నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షర కిరీటి తెన్నేటి మాస్టర్ మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యా వరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. తద్వారా మానవాళికి వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయని, అందువల్ల వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని అందరూ నిషేధించాలని తెలిపారు. నేటి సమాజంలో అధిక విజ్ఞానం గ్రంథాలయంలో లభ్యమయ్యే వివిధ పుస్తకాల ద్వారా లభిస్తుందని, ప్రతి ఒక్కరు చిన్నతనం నుంచి గ్రంథాలయానికి వెళ్లే అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి దాతల సహకారంతో ఆఖరి రోజు ప్రముఖుల చేతుల మీదుగా బహు మతులు అందజేస్తామన్నారు. సోమవారం నిర్వహించిన పోటీలలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్థలం చూపించకుండా గృహాలు తొలగించరాదు

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : ఏళ్ల తరబడి గొల్లవంతిప్ప రోడ్డులో నివాసముంటున్న నిరుపేదల గృహాలను తొలగించాలని అధికారులు, నాయకులు చూస్తున్నారని, వారికి స్థలం చూపించకుండా గృహాలు తొలగించరాదని వైసీపీ భీమవరం నియోజకవర్గ

ఇన్చార్జి చిన్నిల్లి వెంకట్ రాయుడు అధికారులను కోరారు, సోమ వారం గృహాల లబ్ధిదారు లతో కలిసి కలెక్టరేట్ వద్ద కొద్దిసేపు ధర్నా చేసి అనంతరం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదల్ని ఎన్నడు విస్మరించకుండా కాపాడుకుంటూ వచ్చా రని, నిరుపేదలంటే వైసీపీ అధినేత జగన్‌కు అమితమైన ప్రేమ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గంట సుందర్ కుమార్, గంటా రాహుల్ కుమార్, ఇంటి సత్యనారాయణ, ఇరింకి సతీష్, పలువురు వైసీపీ కార్యకర్తలు, గృహలబ్ధిదారులు పాల్గొన్నారు.

సమాజహితాన్ని కోరే కవులు అభినందనీయులు

విశాలాంధ్ర-భీమడోలు: సమాజ హితాన్ని కోరే కవులు అభినంద నీయులని పలువురు వక్తలు అన్నారు. భీమడోలు శాఖ గ్రంథా యంలో 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలను పురస్కరించుకుని నాలుగో రోజైన సోమవారం కవి సమ్మేళనం పండిత చర్చా గోష్ఠిని నిర్వహించారు. తొలుత విద్యార్థులతో ప్రతిజ్ఞ

చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి అభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు పండితులు డాక్టర్ మద్దాల పెద్దిరాజు విద్యార్థులకు చక్కని సాహిత్యానికి సంబంధించిన విషయాలను అవగతం అయ్యేలా వివరించారు. శ్రీశ్రీ, ఆరుద్ర, రచించిన రచయిత రచనలను చిన్నారులకు తెలియజేశారు. అనంతరం చిట్టి చేతులు చక్కని కవితలు అనే పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం విద్యార్థులకు, యూత్‌కు సెల్ఫోన్ వద్దు గ్రంథాలయాలే ముద్దు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కె. శ్రీనివాస్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, రీడర్స్ కమిటీ అధ్యక్షుడు ముప్పిరిశెట్టి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీదారుల ఫిర్యాదుల పరిష్కారంలో వారు సంతృప్తి చెందేలా ఉండాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్

సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరావు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాల న్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించా లన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఏ విధంగా జరిగిందో ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్ధిదారులు స్పందన సంతృప్తికరంగా లేదని తెలిపారు. సమా వేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నాచు గుంట శివారు కొత్త గూడెం రహదారికి సిసి రోడ్డు పనులు సోమవారం శ్రీకారం చుట్టారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.40 లక్షలతో అర

కిలోమీటర్ వరకు సీసీ రోడ్డు వేస్తారు. ఉంగుటూరు మండల పంచాయతీరాజ్ ఏఈ కృష్ణమోహన్ దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే ధర్మరాజు కృషితో రోడ్డు పనులు జరగటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

దేశభక్తి గేయాల పోటీలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాల యంలో సోమ వారం దేశభక్తి గేయాల పోటీ గ్రంథాలయ అధికారి వి.శ్రీని వాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేత లుగా గరికపాటి బాపయ్య

శర్మ, ఎ.జనార్దన్ రావు, ప్రతి వీర స్వామి, జన విజ్ఞాన వేదిక గౌరవ సలహాదారుడు, వి.జాన బాబు , ఏవీ లక్ష్మణరావు కె.వి సత్య ప్రకాష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, వివిధ పాఠశాలల నుండి 50 మంది పాల్గొన్నారు.

చిత్రలేఖనం మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర-టి నరసాపురం: చిత్ర లేఖనం మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయ కులు పురం శ్రీనివాస్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాల యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచి సృజనా త్మకతను, కళా నైపుణ్యా లను పెంపొందించు

కోవాలని సూచించారు. చిత్రలేఖనం వంటి పోటీల ద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు ఆర్.కిషోర్, విజన్ యు పి స్కూల్ ఉపాధ్యాయిని కె. మహాలక్ష్మి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికోద్యమ నిర్మాత లాలాలజపతిరాయ్

ఏఐటీయూసీ ఘన నివాళి

విశాలాంధ్ర-ఏలూరు: అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వ్యవస్థాపకులు లాలా లజపతిరాయ్ 97వ వర్ధంతి పురస్కరించుకొని ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏలూరు కోట దిబ్బ,ఎస్ ఆర్ వన్ సర్కిల్ వద్ద వర్ధంతి సభ నిర్వహించారు. ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎ. అప్పలరాజు అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమంలో ముందుగా ఏఐటీ యూసీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే ఆవిష్కరించగా,లాలా లజపతిరాయ్ ఫోటోకు పెన్షనర్స్ అసోసి యేషన్ కార్యదర్శి మహాలక్ష్మి, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి అప్పలరాజులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే,సహాయ కార్యదర్శి పి. కిషోర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహాలక్ష్మి మాట్లాడుతూ భారతదేశంలో కార్మికో ద్యమ నిర్మాత,మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి వ్యవస్థాపకులు లాలా లజపతిరాయ్ అని తెలిపారు.ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్ అని కొనియాడారు.ఒక ప్రక్కన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే మనదేశంలో శ్రమ దోపిడీకి గురవుతున్న

కార్మిక వర్గానికి వారి హక్కుల సాధన కొరకు కార్మిక సంఘం అవసరం అని భావించి అఖిల్ భారత ట్రేడ్ యూని యన్ కాంగ్రెస్ ను స్థాపించారని వారు గుర్తు చేశారు. ఏఐటీ యూసీ ఆనాటి నుండి నేటి వరకు దేశంలో కార్మికులు,ఉద్యోగులు పెన్షనర్స్ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు ఎస్ ఎం వి సుబ్బారావు, డి వెంకటేశ్వరరావు, డి. అప్పారావు, బి.నారాయణరావు, సైదు బాజీ, డి దుర్గాప్రసాద్, జె ప్రసాద్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎల్.పాండు రంగారావు, ఎన్.మధుసూదన రావు, కే. జయప్రకాష్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యాపార రంగంలోకి రావాలి

విశాలాంధ్ర-జీలుగుమిలి : యువత ఉపాధి కోసం వ్యాపార రంగంలోకి రావాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. సోమవారం జీలుగుమిల్లిలో గడ్డమణుగు రవి కుమార్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆశ టీ టైం" స్టాల్ ను పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు, గడ్డమణుగు రవికుమార్, కరాటం సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజుతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ

స్వయం ఉపాధిని లక్ష్యంగా పెట్టుకుని యువత ఇలాంటి వ్యాపారాలు ప్రారంభించడం ఎంతో ప్రశంసనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : శిశు రక్షణలో మాతృ సంరక్షణ ఒక భాగమని, తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని మదర్ నెస్ ఫర్టిలిటీ వుమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ వి. వంశీ శివరామరాజు, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పివి చైతన్య వర్మ అన్నారు. భీమవరం మదర్ నెస్ ఫర్టిలిటీ వుమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్లో సోమవారం ప్రపంచ అకాల ప్రసవ దినోత్సవాన్ని (ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే) నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది 13 మిలియన్లకుపైగా పిల్లలు నెలలు నిండకుండా జన్మిస్తున్నారని, ప్రతి పది జననాలలో ఒకటి నెలలు నిండకుండా జన్మించిన శిశువులేనని, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బలమైన ఆరంభం ఇవ్వాల న్నారు. వీరిలో చాలామందికి నాణ్యమైన సంరక్షణ లభించడం లేదన్నారు. అకాల శిశువులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని, అకాల శిశువుల సంరక్షణ వైద్యులకు ఒక సవాలుగా ఉంటుందన్నారు. గర్భం దాల్చిన 37 వారాల ముందుగా శిశువు జన్మించినట్ల యితే వైద్యులు ఆ శిశువును ప్రీటర్మ్ శిశువుగా పరిగణిస్తారని, ఇలా నెలలు నిండకుండా పుడుతున్న శిశువులు చాలానే అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటు న్నారన్నారని తెలిపారు. ఇటువంటి శిశువులకు

మదర్ నెస్ ఫర్టిలిటీ వుమెన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్లో, ఆధునిక నీయోనటల్ ఇన్టెన్సివ్ కేర్, సీనియర్ వైద్యులు, అనుభవజ్ఞులైన ఎన్ఐసియు నర్సుల లభ్యత, డిశ్చార్జ్ తర్వాత నిరంతర ఫాలో అప్ సిస్టమ్లను ఏర్పాటు చేసి వీరికి అందిస్తున్నట్టు తెలిపారు. కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సందీప్ పంచాల, డాక్టర్ గోకుల్ నాథ్, మదర్‌నెస్ హాస్పిటల్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ కలిదిండి మానస శ్రావ్య మాట్లాడుతూ నెలలు నిండకుండా జన్మించిన శిశువులు అనేక లోపాలతో సహా ప్రాణాంతక సమస్యలకు తరచు గురవుతారన్నారు. సకాలంలో నాణ్యమైన వైద్యంతో అత్యధిక శాతం అధిగమించ వచ్చునని, వీరి మరణాలను ఆపవచ్చునన్నారు. అనంతరం చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ రేడియాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ దుర్గామౌనిక, కన్సల్టెంట్ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ మాధురి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కలెక్టరు కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర -ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరం ఆవరణలో సోమవారం కార్తీక సమారాధన మహోత్సవం-2025 భాగంగా జిల్లా అటవీశాఖ

ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సంయుక్తంగా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కార్తీక వనసమారాధన మహోత్సవంలో మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణకు ఒక ముఖ్యమైన భాగం అని,ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. మొక్కలు నాటడం ఒక అలవాటుగా చేసుకోవాలని, ప్లాస్టిక్, క్యారీ బ్యాగ్లు వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని,ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా అటవీ శాఖ అధికారి సి.హెచ్. సూర్యనారాయణ, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి.నాంచారయ్య, అటవీశాఖ అధికారులు యస్.వి.కుమార్, పి.మోహిని విజయలక్ష్మీ, అటవీ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో వైసీపీ నాయకులు కొలూరి యోగేశ్వరరావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్

అప్పారావు,ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కానుమూరి సునీల్ కుమార్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదవారికి అందుబాటులో జిల్లాకి ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మించాలని నిశ్చయించి అన్ని జిల్లాలకు మెడికల్ కాలేజీలను మంజూరు చేసి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో మెడికల్ విద్యను అందించాలని దృఢ సంకల్పంతో కాలేజీలో నిర్మిస్తే కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆగే వరకు వైసీపీ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

విద్యార్థులకు బాసటగా ఎస్సీ బాలుర వసతి గృహం

విశాలాంధ్ర-ముదినేపల్లి : మండల కేంద్రమైన ముదినేపల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహం నిర్వహించ బడుతోంది. ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాల విద్యాభివృద్ధికి నడుపబడుతున్న హాస్టల్ ఇతర ప్రాంతాల విద్యార్థులు ఆకర్షించబడుతున్నారు. ఇంటర్ నుండి డిగ్రీ , ఐటిఐ , పాలిటెక్నిక్ , బి ఫార్మసీ, బిఇడి విద్యార్థులు ఈ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. ముదినే పల్లిలో ప్రకృతి సహజ సిద్ధమైన వాతావరణంలో నిర్వహిస్తున్న హాస్టల్‌లో సౌకర్యాలు మెరుగుపరిచేం దుకు రూ. 5 లక్షల

వ్యయంతో మరమ్మత్తులు , ఆర్ డబ్ల్యు ఎస్ నిర్మించిన స్వచ్ఛ భారత్ మిషన్ టాయిలెట్స్ బ్లాక్ పూర్తి చేశారు. ఈ వసతి గృహంలో చదువుకున్న వారికి నెలకి రూ. 1600 మెస్ చార్జీలు అందిస్తున్నారు. ట్రంకు పెట్టె , ప్లేటు గ్లాస్ , బెడ్డింగ్ మెటీరియల్ , కెరీర్ గైడెన్స్ ను అందిస్తున్నట్లు వార్డెన్ ఆర్.వి అప్పలస్వామి తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేలా చూడాలి : జడ్జి శ్రీదేవి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : వయో వృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయతలు చూపడంతో పాటు వారు సమాజంలో గౌరవంగా జీవించేలా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ యస్.శ్రీదేవి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం ఏలూరు నగరంలోని వెంకటాపురం ప్రాంతంలోని ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల హక్కులు, చట్టాలు పైన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వయోవృద్ధులు వారి పిల్లలు నుండి సంరక్షణ, పోషణ లోపం అయిన వారి నుండి భరణం ఇప్పించడం లేదా పిల్లలకి ఇచ్చిన ఆస్తుల (గిఫ్ట్ డీడ్) ను రద్దు పరిచి తిరిగి తల్లిదండ్రులకు చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే ఆ బాధ్యతలను న్యాయ సేవాధికార సంస్థలు తీసుకుంటాయని, అటువంటి సమస్యలు ఉన్నవారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, ప్రేమాలయం గౌరవాధ్యక్షులు టివిఆర్.గురూజీ, ప్రెసిడెంటు టి.సుబ్బారావు, సెక్రటరీ రాంబాబు, వైస్ ప్రెసిడెంటు యయన్.వి. మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు స్థానిక ప్రత్తిబాదలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వృద్ధుల ఆశ్రమంలో వయో వృద్ధుల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ పి.వెంకటేశ్వర రావు, తుమ్మలపల్లి స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజరు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : సార్వా ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్‌భానో పేర్కొన్నారు. సోమ వారం కార్యాల యంలో జరిగిన సమావేశానికి రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లర్లు హాజరయ్యారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సందర్భంలో ఎదురవుతున్న ఇబ్బందులను చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తీసు కుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.గంగాధరరావు, ఆఫీసు పరిపాలన అధికారి పి..అనురాధ, సహకార శాఖ సబ్ డివిజనల్ అధికారి ఈ.లక్ష్మీకాంతం, కోపరేటివ్ ఇన్‌స్పెక్టర్ కె..రవికుమార్, తాలూకా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు మట్టే వెంకన్నబాబు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు కూటమి ప్రభుత్వ సహకారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కూటమి ప్రభుత్వం డప్పు కళాకారులకు పూర్తి సహకారాన్ని అందచేయడానికి సిద్ధంగా ఉందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు. 45 సంవత్సరాలు నిండిన మాదిగ డప్పు కళాకారులకు పింఛన్ ఇప్పించాలని మేఘలాదేవిని కొయ్యలగూడెం బాబు జగజీవన్‌రామ్ కాలనీ కి చెందిన 30 మంది డప్పు కళాకారులు కలుసుకుని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డప్పు కళాకారులకు పింఛన్లు విడుదల చేయాలని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు అధిష్టానానికి తమ సమస్యను తెలియజేస్తానని తెలిపారు. డప్పు కళాకారులకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తమర్సి రత్నరాజు, అయినపర్తి నాగేశ్వరరావు, గూడపాటి శ్రీను, కొలూరు వెంకటేష్, కోరుకొల్లు గంగరాజు, ఏలేటి సోమరాజు, బొబ్బర శ్రీను, బొబ్బర గంట్లయ్య, కింతాలి శ్రీను, మామిడూరి ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్

విశాలాంధ్ర - పాలకోడేరు : ప్రతి రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఏ ఒక్క రైతు అధైర్య పడవలసిన అవసరం లేదని డిప్యూటీ స్పీకర్, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. సోమవారం పాలకోడేరు మండలంలోని గరగపర్రు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణరాజురాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, తుఫాను సమయంలో తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి నష్టం రాకుండా చూస్తామని అన్నారు. ముందుగా డ్వాక్రా మహిళలకు మన డబ్బు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా కోటి 35 లక్షల చెక్కును డ్వాక్రా మహిళలకు అందించారు. ఈ కార్యక్ర మంలో డెల్టా వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళీ కృష్ణంరాజు, పాలకోడేరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు, జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, డి ఆర్‌డిఏ అధికారి వేణుగోపాలరావు, మండల వ్యవసాయ అధికారిణి సంధ్య, సొసైటీ సీఈవో నరసింహరాజు, ఏపీఎం భారతి, ఇతర అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాలకొల్లులో వైసీపీ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - పాలకొల్లు :ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైసీపీ చేపట్టింది. ఇందులో భాగంగా సోమవారం పాలకొల్లు పట్టణ పరిధిలోని 27వ వార్డు ఎల్.ఆర్ పేట పార్కులో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకొల్లు వైసీపీ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు హాజరయ్యారు. సుమారు 200 మంది స్థానిక ప్రజలు పాల్గొని తమ సమస్యలను వైసీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల గోపికి వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గుడాల గోపి బాధితులకు హామీ ఇచ్చారు. వైసీపీ నేతలు యడ్ల తాతాజీ, కర్రా జయ సరిత, మద్దా చంద్రకళ, జోగాద ఉమామహేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కొరాడ శ్రీనివాసరావు, పాలపర్తి కృపానాథ్, ఉప్పే పండు, గేదెల నరసింహారావు, ఉనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - నిడమర్రు:రైతులకు ఎటు వంటి కష్టం నష్టం లేకుండా పారదర్శకంగా, సులభంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టామని ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం నిడమర్రు మండలం అడవికొలను గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నేతలు, రైతులు, అధికారులతో కలిసి ఉంగుటూరు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి, వ్యవసాయ రంగాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందించే విధంగా అనేక వ్యవసాయ పరికరాలను సబ్సిడీ పై అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు నిమ్మల దొరబాబు, గ్రామ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి , పిఏసిఎస్ అధ్యక్షులు చలసాని జగన్మోహనరావు రైతులను కోరారు. మండలంలోని చిగురుకోట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణంతో తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు విక్రయించుకోవలసిన పనిలేదన్నారు. దళారులు, మధ్యవర్తులు , మిల్లర్ల చేతిలో నష్టపోకుండా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగళ్ళ గణేష్ రావు, కందేపి నరేంద్ర, కొడాలి కృష్ణ ప్రసాద్, అడుసుమిల్లి శ్రీమన్నారాయణ, వివిఏ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Yalla Gangaiah S/o Yalla Venkanna, Resident Address 21-88/1, Dharmapuram, Akividu, Wg Dist, AP-534235. I Have Changed My Name From **Yalla Poulraju** (Old Name) To **Yalla Gangaiah** (New Name). Hence After All My Documents And Correspondence Will Be Continue With My New Name **Yalla Gangaiah.**

సహకార సొసైటీలో అక్రమాలు

- సొసైటీ అధ్యక్షుడు పోతునూరు బజ్జి అరెస్ట్
- రూ. 51లక్షలు సొమ్ము కాజేసిన వైనం

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు మండలం పోతు నూరులోని భోగేశ్వర స్వామి సహకార సొసైటీలో భారీగా అక్రమాలు జరిగాయని దెందులూరు పోలీసులు కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ నాయకుడు పోతునూరు బజ్జి, ధూళిపాల నాగేంద్ర వరప్రసాద్ ను సోమవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. 51 లక్షల రూపాయల సొసైటీ సొమ్ము కాజేసారని కేసు నమోదు చేశారు. ఆడిట్‌లో వెలుగు చూసిన సంచలన నిజాలు, అక్రమాలు వాస్తవమేనని నిర్ధారించిన ఎంక్వైరీ కమిటీ దీంతో డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ఫిర్యాదు పై పలు క్రిమినల్ సెక్షన్ల కింద క్రైమ్ నెంబర్ 268/2025 గా కేసు నమోదు చేసి పోతునూరు బజ్జీని అదుపులోకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్ ధీరజ్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర -నూజివీడు :ఏషియన్ ఆర్చరీ విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన క్రీడాకారుడు ధీరజ్ కు నూజివీడు సారధి ఇంజనీరింగ్ కళాశాలలో ఘన సన్మానం నిర్వహించారు. గత రెండు రోజులుగా నూజివీడు సారధి ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి వోల్గా ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల ఆర్చరీ ఛాంపియన్షిప్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో నిర్వహించిన ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ గోల్డ్ మెడలిస్ట్ బొమ్మదేవర ధీరజ్, ఏషియన్ కప్ స్టేజ్ 3 కి జాతీయ జట్టుకు ఎంపికైన నూజివీడుకు చెందిన కొండపావులూరి యుక్త శ్రీ,ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ చెరుకూరి సత్యనారా యణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథులను ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి అంజాద్ అలీ, సారథి ఇంజనీరింగ్ కళాశాల ఏవో రామచంద్రరావు తదితరులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాప శ్రీనివాసరావు, పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అక్కినేని చందు, కొండపావులూరి సాయి వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం కార్తీక మాస వన సమారాధన నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకల పాటి నిర్మల కుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో కార్తీక మాసానికి ఒక ప్రత్యేక పావన స్థానం ఉందని, ఈ పవిత్ర నెలలో మనం చేసే పూజా-ధ్యానాలు మనసుకు ప్రశాంతతను మాత్రమే కాకుండా, సమాజంలో సమైక్యతను పెంపొందించడానికి కూడా దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. స్వరూప రాణి, కెవి గణేష్ కుమార్, డాక్టర్ జి.వెంకటరమణ, బి. శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ చైతన్య, డాక్టర్ సిహెచ్ అనురాధ, కె. గిరిబాబు, మోహిన్ అన్సారి, పి. భాస్కర్ రావు, డాక్టర్ షేక్ పర్వీన్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

SIR C.R. REDDY COLLEGE OF PHARMACEUTICAL SCIENCES

ELURU-534007; EMAIL: sircrreddypharmacy@gmail.com

FEW SEATS AVAILABLE | NOTIFICATION FOR CAT-B & SPOT ADMISSIONS

Applications are invited from eligible students under CAT - B QUOTA/ SPOT Admissions - for **M.Pharmacy** Programme and **SPOT** Admissions- for Diplomain Pharmacy Programme for **the Academic Year 2025-26.** Filled in applications along with relevant certificates shall be submitted to the office **on or before 19-11-2025.**

Contact : 8125102117, 9985854428, 9966847776

Dr. M.B.S.V.PRASAD, SECRETARY

ముమ్మరంగా వర్జీనీయా పొగాకు నాట్లు

విశాలాంధ్ర-దేవరపల్లి: మండలంలో ముమ్మరంగా వర్జినయ పొగాకునాట్లు కొనసాగుతున్నాయి ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో పొగాకునట్లు ప్రారంభం అయ్యాయి తుఫాను కారణంగా ఈ సంవత్సరం 20 రోజులు ఆలస్యంగా కొనసాగుతున్నాయి. తుఫాను వలన రైతులు ఎక్కువ ఆందోళన చెందారు. పొగాకు బోర్డ్ చైర్మన్ యశ్వంత్ కుమార్ ఇటీవల పర్యటించారు. ఆయన పర్యటనలో పొగాకు నారుమళ్ళను పరిశీలించారు. మండలంలో దేవరపల్లి పల్లంట్ల కృష్ణపాలెం ఎర్నగూడెం సంగాయిగూడెం ధూమంతుని గూడెం బందపురం గ్రామాలలో గత పది రోజులు ఉండి రైతులు పొగాకునట్లు వేస్తున్నారు పొగాకు నారు కూడా అందుబాటులో ఉండటంతో నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోపక్క పొగాకు వేలం కేంద్రం వద్ద పొగాకు బే రన్ రిజిస్ట్రేషన్ కూడా దాదాపు పూర్తయింది ఈ సందర్భంగా రైతులు పొగాకు నాట్లు వేస్తున్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - దేవరపల్లి : విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చు కుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం అన్నారు దేవరపల్లి మండలం ఎర్నగూడెం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు సైబర్ నేరాలు గురించి ఫోక్స్ యాక్ట్ తదితర అంశాల గురించివిద్యార్థులకు ఎస్ఐ సుబ్రహ్మణ్యం వివరించారు అలాగే సమాజంలో జరుగుతున్న పరిస్థి తులను అవగాహన చేసుకుని భవిష్యత్తును బంగారు బాటలు మార్చు కోవాలని ఆయన సూచించారు మండల విద్యాశాఖ అధికారి ఎం తిరు మల దాసు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకుని మంచి జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు ప్రతాప్ కుమార్ ఎర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఛత్రపతి శివాజీ గ్రంథాలయ అధికారి జి అనిత గ్రంథ పాఠకులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేసుకోండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర - సీతానగరం: పేదలకు సొంతింటి కల సాకారం చేసుకోవలని ఎంపిడిఓ ఎమ్ భారతి కోరారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఆవాస్ 2.0 క్రింది పేదలకు సుమారు ఒక లక్షా యాబై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ సందర్భంగా ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు తమ సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనే సదుద్దేశంతో నవంబర్ 5 నుండి 30వ తేదీ వరకూ అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తు లబ్దిదారులు తమ సొంత స్థలం పట్టా, లబ్దిదారుని పాస్ పోర్ట్ ఫోటో, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, మొబైల్ నెంబర్, యజమానులు భర్త, భార్య అకౌంట్ పాస్ బుక్, ఉంటే ఉపాధి హామీ జాబ్ వంటి వివరాలను సమర్పించాలని అన్నారు. ఈ దరఖాస్తులను మీ గ్రామ సచివాలయంలో కాని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో కాని అందిం చవచ్చు అన్నారు. అలాగే గృహ నిర్మాణ శాఖ ఇంచార్జి ఏ ఈ సుబ్రమ ణ్యం మాట్లాడుతూ ఈ ప్రభుత్వ లబ్దిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీకు ఏదైనా సందేహాలు ఉంటే మీ గ్రామాల్లో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లను సంప్రదించాలని కోరారు.

నిర్ణీత గడువులో అర్జీలు పరిష్కారం : ఆర్డీఓ



విశాలాంధ్ర- కొవ్వూరు: కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత మీకోసం పీజీఆర్ ఎస్ వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారద ర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వా లని, ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోపు పరిష్కారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యా లయంలో నిర్వహించిన "పీజీఆర్ఎస్, మీ కోసం" కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఆమె స్వీకరించారు. మొత్తం 11 అర్జీలు పీజీఆర్ఎస్ ద్వారా అందాయని తెలిపారు. ప్రజలకు చేరువైన సుపరిపాలన కోసం ప్రభుత్వ మిచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రతి శాఖాధికారి తమ శాఖకు సంబంధించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూచించారు. క్షేత్ర స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి తిరిగి అర్జీలు రావడానికి అవకాశం లేకుండా చూడటం అధి కారులు లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్సీ తహసీల్దార్ అచ్యుత కుమారి, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వినతులను సమయానికి, పూర్తిగా పరిశీలించి, నిర్లక్ష్యం లేకుండా పరిష్కరించా ల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉం దని ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్ సూచించారు. సోమ వారం రాజమండ్రి ఆర్డీవో కార్యాల యంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన 7 అర్జీలను ఆయన స్వీకరించారు. ముఖ్యంగా రిసర్వే సమ స్యలు, పట్టాదారు పాస్‌బుక్ సవరణలు, భూసంబంధిత వివిధ ఇబ్బందులపై అర్జీలు అందినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంపై మాట్లాడుతూ ఆర్డీవో కృష్ణ నాయక్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యంతో అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలకు నేరుగా ఉపశమనాన్ని అందించే కార్యక్రమమని పేర్కొ న్నారు. అందుకే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో వేగవం తంగా పరిష్కరించడం సంబంధిత అధికారుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా వ్యవహరించినప్పుడే ప్రభుత్వంపై, అధికా రుల పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు.

పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్

అనపర్తిలో ప్రారంభానికి సిద్ధం

విశాలాంధ్ర - అనపర్తి : నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ అనపర్తిలో ప్రారంభానికి సిద్ధమైంది. రాష్ట్రం లోని పేద ప్రజలందరికీ తగినంత, నాణ్యమైన ఆహారాన్ని కేవలం రూ.ఐదులతో అందించా లన్న ధ్యేయంతో, ఉదయం అల్పా హారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం వంటి మూడు పూటల భోజ నాన్ని ఈ క్యాంటీన్ ద్వారా అందించే ఏర్పాట్లు పూర్త య్యాయి. రోజువారీ కూలీలు, ఆటో డ్రైవ ర్లు, చిరు వ్యాపారులు, వలస కార్మికులు వంటి వర్గాలకు ఈ పథకం ఎంతో ఉపయు క్తం కానుందని, "రాష్ట్రంలో ఒక్కరైనా ఆకలి తో ఉండకూడదు" అన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ఈ సేవలు ముందుకు సాగనున్నాయి. అనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక చొరవతో స్థలాన్ని సేకరించి, శంకుస్థాపన చేసి, క్యాంటీన్‌ను త్వరితగతిన పూర్తి చేయించారు. ప్రస్తుతం అనపర్తి అన్నా క్యాంటీన్ తుదిమెరుగులు దిద్దుకుని, త్వరలోనే ప్రజల సేవలకు అందుబాటులోకి రానుంది. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషితో పేదల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ సేవ మళ్లీ ప్రారంభం కానుం డటంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సర్వతోముఖాభివద్ధికి క్రీడలు దోహదం

విశాలాంధ్ర - రాజానగరం : విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి క్రీడలు సైతం దోహదపడతాయని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ(జిజియు) వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు.చంద్ర శేఖర్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ ప్రకాష్ స్కూల్లో మూడు రోజులుగా జరిగిన రిమ్ జిమ్ క్రీడా పోటీలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భావితర పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది ప్రత్యేక పాత్రని, విద్యార్థులు అన్ని అంశాల్లో సర్వతోముఖాభివద్ధి సాధించేందుకు శ్రీ ప్రకాష్ వంటి విద్యాసంస్థలు చేస్తున్న కృషిని కొనియాడారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి చిట్టూరి విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేడుకలు వేదికలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు అందుకు అను గుణంగా సాధన చేస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమ తులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు, సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవివిఎస్.మూర్తి, మేనేజర్ ఏ ఎస్ ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ విమల,వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

చక్రద్వారబంధంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - రాజానగరం : జాతీయ సేవా పథకం నేతృత్వంలో స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలు, వివిధ అంశాలపై అవగాహన అందిస్తూ ప్రజల్లో చైత న్యం కల్పించడం శుభపరిణామమని టీడీపీ సోషల్ మీడియా కన్వీనర్ సోడసాని త్రిమూర్తులు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని చక్ర ద్వారబంధం గ్రామంలో ఏడు రోజుల పాటు జరగనున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో ఇటువంటి సేవ కార్యక్ర మాలు చేపడ్డటం సంతోషమన్నారు. జాతీయ సేవా పథ కం ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.గోపాల కృష్ణ మాట్లా డుతూ మద్యపాన నిషేధం, బాల్య వివాహాలు, పర్యా వరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు. ఇందుకు సహకరించిన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.సూర్య కుమారి విద్యార్థులకు,గ్రామ ప్రజలకు చక్కటి అవగాహన కల్పించడం ,ఇంటింటికి తిరుగుతూ మంచి కార్యక్ర మాలు చేపడుతున్న వాలంటీర్లను అభినందించారు.

జీఎస్ఎల్ ఆధ్వర్యంలో :

మండలంలోని సూర్యారావుపేటలో జీఎస్ఎల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో వారంరోజుల ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. దీనిలో భాగంగా ఇంటింటికీ తిరిగి సర్వే, ఆరోగ్య పరీక్షలు, రాజానగరం పి.హెచ్.సిలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య బోధన అంగన్ వాడి పిల్లలకు ఆరోగ్య బోధనపై కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాలిని వివరించారు.శిబిరాన్ని ఎన్ఎస్ ఎస్ సేవా శిబిరాన్ని రాష్ట్ర ఎన్ ఎస్ ఎస్ చీఫ్ కోఆర్డి నేటర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ కేంప్ ని సందర్శిం చారు. కార్యక్రమాల వివరాలను ప్రిన్సిపాల్ డాక్టర్ గీతా ప్రవీణ,గ్రామ సర్పంచ్ కుందేటి ప్రసాద్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర - కొవ్వూరు : వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం కొవ్వూరు రూరల్ పోలీసు స్టేషన్‌ను కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ తనిఖీ చేశారు. ఎస్సై శ్రీహరి డీఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. డీఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేసారు. పెండింగ్ కేసు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కొవ్వూరు డివిజన్ పరిధిలో ఫ్రెండ్లీ పోలీస్ నడుస్తున్నదన్నారు. బాధితులు ఎవరైనా నిర్భయంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయొ చ్చన్నారు. అదే విధంగా ఫిర్యాదుల స్వీకర ణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. రూరల్ సీఐ విజయ బాబు, ఎస్ఐ శ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.

దుళ్ల గ్రామంలో చోరీ

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, దుళ్ల చెరువు గట్టున మెయిన్ రోడ్‌లోని ముసునూరి సూరిబాబు ఇంట్లో జరిగిన చోరీలో సుమారు ఐదున్నర కేజీలు వెండి వస్తువులు, ఇరవై గ్రాములు బంగా రం, ఒక లక్షా డెబ్బై ఐదు వేల రూపాయలు నగదు చోరీకి గురైనట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు గత ఆదివారం కుమార్తె ఇంటికి అమలాపురం వెళ్లారు. అయితే ఈరోజు సోమవారం ఉదయం ఇంటి తలుపులు పగుల గొట్టి ఉండడం గమనించిన చుట్టు పక్కలవారు సమాచారం ఇవ్వడంతో కుటుం బ సభ్యులు దుళ్ళ చేరుకున్నారు. బాధిత కుటుంబం పిర్యాదు మేరకు సిఐ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ పరిశీలన, క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. జరిగిన చోరీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

చలో విజయవాడను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గోపాలపురం : ఓ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్లో డిసెంబర్ 4న జరిగే మాదిగల విజయోత్సవ సభకు మాది గలంతా భారీ సంఖ్యలో తరలావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు గల్లా శీను, బొబ్బిలి వెంకటరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా స్థానిక ఉప్పరగూడెంలోని మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చలో విజయవాడ కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గల్లా శీను బొబ్బిలి వెంకటరాజులు మాట్లాడుతూ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోగుల వెంకటేశ్వ రావు ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభ ప్రారం భమవుతుందన్నారు. ఈ సభకు మాదిగ సోదరులంతా వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజీనామా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, ప్రస్తుతం ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న నీరుకొండ సత్యనారాయణ తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నీరుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి గత ఎన్నికలలో తనకు పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించినందుకు ఆ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, తన వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ నుండి తప్పుకుంటున్నానని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఉన్న ప్రస్తుత పరిస్థితులు కుదరకపోవడంతో పార్టీ నుండి తప్పుకుంటున్నానని ఆయన తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని ఆయన మీడియాకు తెలిపారు.

ప్రభుత్వ స్కూలు స్థలం ఆక్రమణకు యత్నం కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - శంఖవరం : మండలంలోని కత్తిపూడి గ్రామంలో ప్రభుత్వ స్కూలుకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని కత్తిపూడి గ్రామానికి చెందిన పాత కొత్తూరులో ఎంపీపీ స్కూలు సుమారుగా 50 సంవత్సరాలు అయ్యి ఉన్నది. సర్వే నెంబర్ 272/3లో 26 సెంట్లు స్థలంలో బిల్డింగ్ అందు సంబంధిత కాళీ స్థలం ప్రభుత్వ భూమి ఉన్నది. ఆ ప్రభుత్వ భూమిలో ఉన్న స్కూలును వేరే చోటకి కొత్త బిల్డింగ్ గట్టి స్కూల్‌గా ప్రస్తుతం పాత స్కూల్ ప్రభుత్వ పనులకు, పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ బిల్డింగులు పాడవడం వల్ల కొంతమంది ఆక్రమ దారులు ఆ స్కూల్ బిల్డింగును ఏ విధమైన అక్రమ కట్టడాలను కట్టకుండా నిలుపుదల చేయవలసిందిగా కలెక్ట ర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ స్కూల్ బిల్డింగ్ జిల్లా విద్య శాఖ సంబంధిత స్థలం కాబట్టి విద్యాశాఖ వారు నుండి తదుపరి చర్యలు తీసుకునేంత వరకు ఏ విధమైన కూల్చివేత జరగకుండా చూడాలని ఫిర్యాదులో తెలిపారు.

ఎస్‌వీఎం సేవలు మరింత విస్తృతం

విశాలాంధ్ర - పెద్దాపురం : ఏజెన్సీ, సముద్ర తీరా ప్రాంతంతో పాటు అన్ని ప్రాంతాల్లో శాంతి వర్ధన మినిస్ట్రీస్ (ఎస్‌వీఎం) సేవలు మరిం త విస్తృతం చేస్తామని పులి మేరు శాంతి వర్ధన విభిన్న ప్రతిభ వంతుల పాఠశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ రాయవరపు వీరబాబు తనయుడు రాయవరపు చైతన్య అన్నారు. సముద్ర తీర ప్రాంతమైన యు కొత్తపల్లి మండలం కొనపాప పేట, మూలపేట గ్రామాల్లో నిరుపేద కుటుంబలకు సోమవారం అమె జాన్, డొనేట్ కార్డు సహాయ, సహకారంతో సుమారు 150 మందికి రూ.1500 విలువ గల కిరాణా కిట్లను చైతన్య, పాఠశాల ఏటి వేణు గోపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా శాంతి వర్ధన సంస్థ పని చేస్తుందన్నారు. విపత్తుల సమయంలో సంస్థ నుంచి అందిచాల్సిన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. కోస్టల్ ప్రాంత ప్రజలు సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చైతన్య కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలకు నిత్యవసర వస్తువులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏటి వేణు, వాలంటీర్లు రాంబాబు, రాజేంద్ర, నెల్లిపూడి అరుణ, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

మల్లేపల్లి సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - గండేపల్లి : మండలం మల్లేపల్లి గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు(62) సోమవారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు. ఆమె అస్వస్థకు గురి కావడంతో రాజమండ్రి బొలినేని హాస్పిటల్‌లో కుటుంబ సభ్యులు జాయిన్ చేయగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆమె మరణానికి చింతిస్తూ పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు

దత్తతపై అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరించి 2025 సంవత్సరంలోని నవంబర్ నెలలో భాగంగా దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతాయి. దీనిలో భాగంగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శ్రీయుత కలెక్టర్ సగిలి షన్మోహన్ కాకినాడ జిల్లా వారు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ప్రతి ఒక్కరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరం, అలాగే రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలు దృష్టిలో పెట్టుకొని దళారీలను నమ్మి అలాగే ఇబ్బందులకు గురి కావద్దని, చట్ట పరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని తెలియజేశారు. ఒకవేళ ఎవరైనా చట్ట విరుద్ధంగా దత్తత తీసుకుంటే చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. దత్తతలో ఉండే వివిధ రకాలైనటువంటి వెసులుబాట్లు అనగా రిలేటివ్ అడాప్షన్ (రక్తసంబంధీకుల దత్తత), స్టెప్ పేరెంటెడ్ ఆప్షన్ తదితర అంశాల మీద అందరికీ అవగాహన కల్పించాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బందికి సూచించారు. నవంబర్ మాసం అంతా గ్రామస్థాయి, మండల స్థాయి, డివిజనల్ స్థాయిలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా దత్తత ప్రచార కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగపర చుకోవాలని తెలియజేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ కాకినాడ జిల్లా వారు చెరుకూరి లక్ష్మి తెలియజేసినారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖను సంప్రదించవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు, సంరక్షణ అధికారులు కె శ్రీనివాస్, జె విజయ మరియు శిశు గృహ ఇంచార్జ్ మేనేజర్ రేవతి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. సంప్రదించవలసిన అధికారులు నెంబర్లు : 8555060818, 6303599264, 9392500795.

ఘనంగా యూనిటీ మార్చ్

విశాలాంధ్ర - కాకినాడ : యువతలో ఐక్యత భావం, దేశ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో ఐక్యత మార్చ్ (యూనిటీ మార్చ్)ను నిర్వహిస్తున్నట్టు కాకినాడ జిల్లా ట్రైనీ కలెక్టర్ మానీషా పేర్కొన్నారు. భారత ప్రభుత్వం యువ జన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి సాంబమూర్తి నగర్ ఆదిత్య ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ వరకు నిర్మించిన 5కి.మి పాద యాత్రను ట్రైనీ కలెక్టర్ మానీషా..ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానీషా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా మేరా యువ భారత్ (మై భారత్) పోర్టల్ నేతృత్వంలో యూనిటీ మార్చ్‌ను దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కాకినాడ గ్రామీణం శాసన సభ్యులు పంతం నానాజీ, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ఉక్కు మనిషిగా ప్రసిద్ది పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి అమూల్యమైన సేవలు అందించారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అఖండ భారత్‌ను నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా జె నరసింహ నాయక్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, మై భారత్ సిబ్బంది ప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్యామకుమార్, బీజేపీ ప్రతినిధులు పి రవి కిరణ్, సాయి కుమార్ యాదవ్, పాపారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఆదిత్య మహిళా డిగ్రీ విద్యార్థినిలు, జేఎన్టీయూకె విద్యార్థులు జిల్లా యువజన అధికారి తిర్రి గోపి పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 382 అర్జీలు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్ శ్రీధర్, ఎస్ఎస్ఏ ఏపీవో పి వేణుగోపాలరావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి రత్నమణి, సీపీవో పీ త్రినాథ్ తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని డీఆర్వో వెంకటరావు అధికారు లను ఆదేశించారు. వివిధ అంశాలపై మొత్తం 382 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కరం నిమిత్తం ప్రజల నుంచి అందుతున్న అర్జీలను సంబంధిత శాఖ అధికారులు స్వయంగా పరిశీలించి సకాలంలో పరిష్కారానికి కృషి చేయా లన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

-ఇన్‌చార్జీ కమీషనర్ కెటి సుధాకర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కాకినాడ నగర పాలక సంస్థ ఇన్‌చార్జీ కమిషనర్ కెటి సుధాకర్ ఆదేశించారు. ప్రతి సోమవారం శారదమ్మగుడి సమీపంలోని కార్పొరేషన్ కార్యాలయ సమావేశ హాల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ సోమవారం కూడా యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ కమిషనర్ కేటి సుధాకర్ స్వయంగా అర్జీదారుల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా విభాగాధికారులకు అర్జీలను ఇంచార్జ్ కమిషనర్ పంపించి వాటిని తక్షణమే పరిష్కరించాలంటూ ఆయన సూచించారు. అంతకుముందునిర్వహించిన 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో మొత్తం 5 మంది ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాస్, ఎస్ఇ పి వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా పృధ్వీచరణ్, డిసిపి కృష్ణారావు, మేనేజర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పేరుతో అధికారులు ఘరానా మోసం

విశాలాంధ్ర - పిఠాపురం : దున్నే వాడిదే భూమి అనేది కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధం అయితే దోచుకునే వాడిదే భూమి అనేది రెవెన్యూ బూర్జువా పార్టీలు రాద్ధాంతం అన్నట్లుగా రీసర్వే పేరుతో ప్రభుత్వభూమిని కబ్జా దారులకు రెవెన్యూ అధికారులుపట్టాలు చిట్టాలు పుట్టిం చేస్తున్నారుని స్థలం కలిగిన రైతులను పిలవకుండా ఇష్టా రాజ్యంగా సర్వే చేయడంతో డాక్యుమెంట్లలో భూమి తారు మారు చేస్తున్నారన్నారు. ఇది సరిచేయమని మాధపురం జల్లూరు ఇలా కొంతమంది రైతులు రెవెన్యూ అధికారులు చుట్టు తిరుగుతున్నా పట్టించుకోపో వడంలేదని కొంతమంది చిన్న రైతులు సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ పాడా పీడికి సోమవారం ఫిర్యాదు చేసారు. ఈసందర్భంగా భూసర్వే పేరుతో బాదితులు ఆవేదన చెందుతున్నారని ఇలా నియోజకవర్గంలో చాలామంది రీ సర్వే పేరుతో భూమి కోల్పోయిన వారు చాలా మంది ఉన్నారని అలాంటి వారికి రీ సర్వేచేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాత సత్యనారాయణ, దుర్గాదేవి,అత్యుతరామయ్య,గోవిందు పాల్గొన్నారు.

వైసీపీ రచ్చబండ, కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - తాళ్ళరేవు : తాళ్ళరేవు మండలం పరిధిలో నీలపల్లి, జార్జిపేటతో పాటు ఆరు గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కాధా గోవింద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, రాష్ట్ర నాయకులు పితాని బాలకృష్ణ, నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లిబోయిన శ్రీను, జడ్పిటిసి దొమ్మేటి శామ్యూల్ సాగర్, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. నీలపల్లి గ్రామ కమిటీ కన్వీనర్ గా రెడ్డి సతీష్, జార్జిపేట గ్రామ కమిటీ కన్వీనర్‌గా రెడ్డి నాగులను ఎన్నుకుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు యుటిఎఫ్ చేయూత

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని మెర్లపాలెం గ్రామం ఎంపిపిఎస్ నెం.3 పాఠశాల ఆవాస ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబాలను ఆదు కోవడానికి యుటిఎఫ్ మండల శాఖ ముందుకు వచ్చింది. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు చిప్పాడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ సంస్థ లక్ష్యాల్లో భాగమైన సామాజిక స్పృహతో, రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సహాయ సామగ్రి పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల

బియ్యం, నిత్యావసర వస్తువులు, తదితరాలు మొత్తం రూ.2,500 విలువచేసే సహాయం అందజేశారు. మండల శాఖ అధ్యక్షులు టి రామకృష్ణ తనవంతుగా ఒక్కో కుటుంబానికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఎంపిపిఎస్ నెం.1 ర్యాలి ఉపాధ్యాయురాలు లక్ష్మీ ఒక్కో కుటుంబానికి రూ.3,000 సహాయం చేసి మానవత్వాన్ని ప్రతిఫలిం చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు, ఎఫ్డ బ్ల్యూఎస్ డైరెక్టర్ ఎస్‌వివిఎన్ఎస్ ప్రసాద్, అధ్యక్షులు టి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుధాకర్ బాబు, కోశాధి కారి కదలి ప్రసాద్, అలాగే కెవి సత్యనారాయణ, బివిఎన్ వాసుకీ, జి అదృష్టం, ఎస్ సాయిరాం, కొండే పూడి ప్రసాద్, కట్టంగ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - అల్లవరం : బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ సౌజ న్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కంటి పరీక్షలు, ఈసీజీ, షుగరు బిపి టెస్టులు ఉచితంగాచేసి డాక్టర్ సుశీల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కిమ్స్ హాస్పటల్ వారి ద్వారా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దొమ్మేటి శాంతి భవాని, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, బొంతు పల్లంరాజు, కారాడి నాగలక్ష్మి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అడపా శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతిల గణపతి, అయిల నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రొళ్ళ శ్రీను, పంచాయతీ కార్య దర్శి అదిశంకరం, దొమ్మేటి రాధాకృష్ణ, ముత్యాల దుర్గారావు పాల్గొన్నారు.

ఆదిత్యకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - మామిడి కుదురు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్య దర్శిగా నియమితులైన కట కంశెట్టి ఆదిత్య కుమార్‌ను సోమవారం మామిడికుదురు లో పార్టీ ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. వైఎస్సార్ సీపీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా కష్టపడి పని చేస్తా మని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య చెప్పారు. అతనికి పుష్ప గుచ్చం అందించి శాలువాలతో సత్కరించారు. ఆదిత్యను కలిసిన వారిలో అంబాజీపేట ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి కొర్ల పాటి కోటబాబు, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు తోరం గౌతమ్, అంబాజీ పేట మండల యూత్ విభాగం అధ్యక్షులు సూదాబత్తుల రాము ఉన్నారు.

కవి సమ్మేళనాలు

విశాలాంధ్ర - కరప : జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని వేలంగి శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు నిర్వ హించి కవులు జాతికి చేసిన సేవలు పై ప్రసంగించారని గ్రం థాల అధి కారి పివి రంగయ్య పేర్కొన్నారు. కవులు కందుకూరి వీరేశలింగం పం తులు, నన్నయ, ఎర్రన్న, తిక్కన, గుర్రం జాషువా వంట కవులను గుర్తు చేసు కుంటూ వారి చిత్రపటాలకు నివాళు లర్పించారు.

కుంగ్ ఫూ-కరాటే పోటీల్లో మండపేట విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మండపేట : కాకినాడలో నిర్వహించిన కుంగ్ ఫూ-కరాటే పోటీల్లో మండపేట విద్యార్థులు ప్రతిభ కన బరిచి బహుమతులు సాధిం చారు. గోల్డెన్ షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మొదటి కుంగ్ ఫూ-కరాటే పోటీలు ఆదివారం జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన దానికి మండపేట నుంచి న్యూ డ్రాగన్ చైనీస్ కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పిట్టా రాజబాబు వద్ద శిక్షణ పొందుతున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు హాజర య్యారు. వీరిలో 30 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారని రాజబాబు తెలిపారు. ఎల్ సిద్ధు-బ్లూ బెల్ట్ ఫస్ట్ ప్రైజ్, ఏడిఎస్‌కే విజయ్-గ్రీన్ బెల్ట్ ఫస్ట్ ప్లేస్, జి దిక్ష సాయి-గ్రీన్ బెల్ట్ ఫస్ట్ ప్లేస్, పి యశ్వంత్-ఆరెంజ్ బెల్ట్ ఫస్ట్ ప్లేస్, సిహెచ్ తరుణ్-ఆరెంజ్ బెల్ట్ సెకండ్ ప్లేస్, షాన్ అర్విన్, కె అజయ్ బాబు ఎల్లో బెల్ట్ ఫస్ట్ ప్లేస్, టీ పద్మనీష్, ఎన్ లోహిత్-వైట్ బెల్ట్ ఫస్ట్ ప్లేస్, ఎం కిట్టు, ఎన్ అజిత్, టి అనూహ్య-వైట్ బెల్ట్ సెకండ్ ప్లేస్‌లలో విజేత లుగా నిలిచి బహుమతులు గెలుచు కున్నారని చెప్పారు. అలాగే మరో 18 మంది విద్యార్థులు తమ తమ బెల్ట్ కేటగిరీల్లో విజేతలుగా నిలిచి బహు మతులు అందుకున్నారని ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా గ్రాండ్ మాస్టర్ రాజబాబు మాట్లాడుతూ ఆత్మరక్షణకు, శారీరక దృఢత్వానికి కుంగ్ ఫూ-కరాటే ఎంతో అవసరం అన్నారు. బాలికలు ఈ కళ నేర్చుకుంటే తమను తాము రక్షించుకునే శక్తి, ఏర్పడుతుందన్నారు.

దిక్కు తోచని స్థితిలో రైతన్న

గిట్టుబాటు ధర లేక లబోదిబో అంటున్న అన్నదాత

విశాలాంధ్ర - పెదపూడి : మొంథా తుఫాన్ ప్రభావంతో పంట పొలాలు నేలకొరిగి పాడైపో వడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు అసలే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే కొంతమంది వరి కోత మిషన్ యజమానులు రేటు పెంచేయడంతో అదనపు ఖర్చు భరించవలసి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాక ధాన్యం కొను గోలు కేంద్రాల్లో ఎకరాకు 25 బస్తాలు మాత్రమే కొనడం జరుగుతుందని అధికారులు తెగేసి చెప్పడం లబో దిబో అంటున్నారు. ప్రభుత్వం రైతులకు ఎంత నష్ట పరిహారం ఇస్తుందో తెలియదు కానీ మిగిలిన ధాన్యం కమీషన్ దారుల ద్వారా మిల్లర్లకు అమ్ముదా మంటే అయినకాడికి అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిం దని ఆందోళన చెందుతున్నారు. కేవలం రూ.1450 ధరకే మిల్లర్లు కొనుగోలు చేయడంతో మొంథా తుఫాన్ ముంచేసిందని రైతులు నిట్టూరుస్తు న్నారు. దేశానికి రైతే వెన్నెముక అనే చెప్పే ప్రజానేతలు తమను కరుణించాలని రైతులు వేడుకుంటున్నారు.

పీజీ విద్యార్థుల పాలిట శాపంగా జీవో నెంబర్ 77

విశాలాంధ్ర - అమలాపురం : పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలనీ జాయింట్ కలెక్టర్‌కి రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కంటేపల్లి నరేంద్ర సోమవారం కలెక్టరేట్లో వినతి పత్రం సమ ర్పించారు. అదేవిధంగా ఈజీఓ నెంబర్ 77 రద్దు చేయని కార ణంగా ఎంతో మంది విద్యార్థులు పీజీ చదువుకు దూరం అవుతు న్నారని కంటెపల్లి నరేంద్ర జాయింట్ కలె క్టర్‌కి స్పష్టం చేశారు. అదే విధంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎనికలకు ముందు మన ప్రభు త్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తాం అన్నారు. కనుక ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకొని విద్యార్థులుకు పీజీ చదువు కునే అవకాశం కల్పించాలని కోరుకుంటు

న్నాం కనుక వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

విశాలాంధ్ర - ఐ పోలవరం : భారతదేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రి సహాయనిధి ప్రజలకు ఆపద లో అండగా ఉంటుందనీ ముమ్మిడి వరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోనీ నాలుగు మండలాల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంపికైన లబ్ధిదారు లకు రూ.36 లక్షల చెక్కులు ఎమ్మెల్యే, కూట మి నేతలతో కలిసి అందచే శారు. ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, ఒగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్, విత్తనాల బుజ్జి, పొన్నమండ రామ లక్ష్మి, మందాల గంగ సూర్యనారా యణ, ధూళిపూడి బాబీ, అర్థాని శ్రీనివాస్, కట్ట సత్తిబాబు, వాడ్రేవు వీర బాబు, పోద్దోకు బాలు, తాడి జానకిరామ్, సంగాని వెంకటేష్, సంగాని సూర్యనారాయణ, వాసంశెట్టి అమ్మాజీ, కమల, శ్రీనివాస్, ములపర్తి బాలకృష్ణ, ఏలూరి మూర్తి, రాయపురెడ్డి మాణి క్యాల రావు, రామకృష్ణ, విశ్వేశ్వరరావు, కూటమినేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పెద్దాపురం

I.A. No. 18/2025 in O.S. NO. 268/2015

Between:

Smt. Saladi Veera Raghavamma (died) Tirumala Prabhavathi and 2 Others

...Petitioners/ Plaintiffs

AND

Puppala Challayamma (died) & Others

...Respondents/ Defendants

R-6: Puppala Satya Kumari, W/o. Varaha Narasimha Rao, aged 55 years, House wife, C/o. Saladi Joginadham, R/o. 1-97, Pallapu Veedhi, Dharmavaram, Prathipadu Mandal, Kakinada Dist.,

...6th Respondent/ Defendant

పై నెంబరు పిటీషనులో 6వ రెస్పాండెంటు/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **దీ. 25-11-2025 సం॥ల తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇ.మురళీ శ్రీధరబాబు (E.M.S.బాబు), రాజమండ్రి

పెద్దాపురం ఎన్.కె.సోమేశ్వరరావు

17-11-2025 అడ్వకేట్, పెద్దాపురం

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదవి సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదవి చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్‌పిఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్‌ఎకౌంట్‌నెం. **MHFLPROKKN000005002637** **1. పట్నాల వీవిఎస్ఎస్ త్రినాథ్ అలియాస్ పాతాల వీరవెంకట సత్యశేష త్రినాథ్ 2. పట్నాల శ్రీలక్ష్మి**	14-ఆగస్టు 2025	**08-ఆగస్టు-2025 నాటికి రూ.7,85,261.83/-**	13-నవంబరు -2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రాపురం మండలం, రామచంద్రాపురం ఎస్‌ఆర్‌ఓ, వెల్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, బ్లాక్ నం:4, ఆర్‌ఎస్.నం: 259/4, పాత డోర్ నం: 4-169/1, డి.నం. 4-185 వద్ద 440 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశముతో ఉన్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనం తోపాటు 154 చదరపు గజాలు లేదా 128 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: సంగి సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు కొంత విస్తీర్ణం, వంగాటి సత్యవతికి చెందిన స్థలం కొంతవరకు, వాసంశెట్టి సత్యంకు చెందిన స్థలం కొంతవరకు, పడమర: కలిగినీడి శ్రావేశ్వరరావుకు చెందిన స్థలం, ఉత్తరం: కొంతవరకు బిఆర్ నం.2 స్థలం, కొంతవరకు సి హర్మన్ ప్లేస్, దక్షిణం: కట్టా మహాలక్ష్మికి చెందిన స్థలం.			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉందునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

ప్రదేశం: తూర్పుగోదావరి, తేదీ: 18 నవంబరు 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

రోడ్లకు మహర్దశ

డిప్యూటీ స్పీకర్ రఘురామ వెల్లడి

విశాలాంధ్ర - ఉండి : కూటమి ప్రభుత్వంలో ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ కలుగు తుందని స్థానిక ఎమ్మెల్యే , డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. మండల పరిధిలోని యదగండి గ్రామం నుండి ఉప్పులూరు ఆర్ అండ్ బి లింకు రోడ్డును, రెండు కిలోమీటర్ల మేరకు, రాయనవానిగూడెం 1.80 కిలోమీటర్ల వరకు తారు రోడ్డు పనులు సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వంలో రోడ్డుకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. రెండు గ్రామాలను కలు పుతూ సుమారు నాలుగు కిలోమీటర్ల మేర నాబార్డ్ నిధులు రూ కోటి 20 లక్షలు వ్యయంతో రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు. రోడ్డు పూర్తయితే ఉప్పు లూరు, రాయినివానిగూడెం, కోలమూరు, గ్రామాలకు, రాకపోకలుకు మంచి సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండగండి బ్యాంక్ చైర్మన్ మంతెన వేణు వర్మ, త్రిసభ్య కమిటీ సభ్యులు బండారు వీర రాఘవులు, ఆర్ అండ్ బి డి .ఈ, ఏ.ఈ, సిహెచ్. టీవీఎస్. ప్రసాదు, కనుమూరి శ్రీహరి రాజు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు గడువులోగా పరిష్కరించాలి

ఎస్పీ నయీమ్

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : ప్రజా సమస్యలపై త్వరి తగతిన స్పందించి, నిర్ణీత గడువు లోగా చట్ట పరిధిలో శాశ్వత పరి ష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులకు ఎస్పి అద్నాన్ నయీం అస్మి,ఆదేశాలు జారీ. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి. ఆర్.ఎస్)కు 9 అర్జీలు వచ్చాయని, అవి సైబర్ మసాల, కుటుంబ కలహాలు, సరిహద్దు తగాదాలు వివిధ సమస్యలతో కూడిన అర్జీలు వచ్చాయి, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ వి. భీమారావు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎస్ సత్యనారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు,

వీధి కుక్కల దాడిలో లేగదూడ మృతి

విశాలాంధ్ర - చింతలపూడి రూరల్ : శివ పురంలో వీధి కుక్కలు వీర విహారం చేస్తున్నాయి. చింతల పూడి మండలం శివపురం గ్రామంలో సోమవారం వీధి కుక్కల దాడి చేసి ఇంట్లో గొడ్ల సావిడిలో కట్టేసిన దూడ లను చంపేశాయి. గ్రామా లను వీధి కుక్కలు ద్విచక్ర వాహనదారుల వెంట పడటం, గొర్రెలను మేకలను పాలదూడలను చంపేస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా సారపు శేషగిరిరావు మాట్లాడుతూ. ఇంట్లో కట్టేసిన రెండు దోడలపై విచక్షణా రహితంగా దాడి చేసి ఒక దూడను చంపేశా యని మరో దూడ చావు బతు కుల మధ్య ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గ్రామంలో పలు వురు మాట్లాడుతూ. వీటి వలన ప్రజలకు భారీగా నష్టం జరుగుతుందని అధికారులు జోక్యం చేసుకొని వీధి కుక్కలను నివారించాలని కోరుతున్నారు.

కలెక్టర్ చొరవతో కువైట్ నుంచి ఇంటికి

విశాలాంధ్ర - అమలాపురం : కువైట్లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెయ్యేరు గ్రామ నివాసి ఆర్ సత్యవతిని సురక్షితంగా స్వదేశానికి చేర్చడంలో కోనసీమ జిల్లా పరిపాలన కీలక పాత్ర పోషించింది. జిల్లా కలెక్టర్ డా మహేష్ కుమార్ రావిరాల ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ తక్షణ చర్యలు తీసుకుని బాధితురాలికి సహా యం అందించింది. 2025 జూలైలో ఉపాధి కోసం కువైట్కు వెళ్లిన సత్యవతి అక్కడ తీవ్ర ఆరోగ్య సమస్యలు, పని చేసే ఇంటి వద్ద మానసిక ఒత్తిడులు ఎదు ర్కొని అనారోగ్యానికి గురయ్యారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ను సంప్రదించగా, కలెక్టర్ డా మహేష్ కుమార్ రావిరాల వ్యక్తిగతంగా ఈ అంశాన్ని పర్యవేక్షించి, కువైట్ లోని సంబంధిత అధికా రులతో సమన్వయం చేసి అత్యవసర సహాయం అం దేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా పరిపాలన సమన్వయంతో సత్యవతిని సురక్షితంగా స్వగృహానికి చేర్చడం విజయవంతమైంది. కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కి, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విదేశాలకు ఉపాధి కోసం వెళ్లదలచిన వారు తప్పని సరిగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ను సంప్రదించి సురక్షిత మార్గాల్లోనే వెళ్లాలని, నకిలీ ఏజెంట్ల ద్వారా ప్రయాణాలు చేయవద్దని నోడల్ అధికారి కె మాధవి సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త గోళ్ళ రమేష్, కె సత్తిబాబు, సఫియా, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి వర్మ

విశాలాంధ్ర - వీరవాసరం: జిల్లాలో నెలకొన్న వివిధ విద్యారంగ సమస్యలు పరిష్క రించమని కోరుతూ ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స సాయి వర్మ జిల్లా విద్యాశాఖా ధికారి నారా యణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ఉపా ధ్యాయ సమ్యసలను, పెండింగ్లో ఉన్న ఎన్వోసిల అనుమతి వెంటనే పూర్తి చేయ మని, పెనుగొండ ఉన్నత పాఠశాల పిడికి పూర్తి జీతం అందేవిధంగా మానవత కోణంలో సాధ్య మైనంత తొందరగా వారి సమస్య పరిష్కరిం చాలని కోరారు. అదేవిధంగా పెనుగొండ మండలం మారెమ్మ గూడెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల శిదిలావస్థలోనికి చేరి మొందా తుఫాన్ ప్రభావం వలన పూర్తిగా శిధి లావస్థ లోనికి చేరిందని, పాఠశాల తరగతి గదులు పూర్తిగా శిదిలావస్థలోనికి చేరి ఏ సమ యం లోనైనా కూలి విద్యార్థులకు ప్రమాదం జరిగే ఉన్నందున అలాగే ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వం దృష్టికి చేరని పాఠశాలల స్లాబ్లు సరి గాలేని పాఠశాలల విషయంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా నూతన తరగతి గదులు, టాయి లెట్స్, వంట షెడ్లు లాంటివి కూడా మంజూరు చెయిం చే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు. వెల గపల్లి గ్రామానికి చెందిన స్టిక్ బుక్కు సీఈవో, ఎన్ ఆర్ఐ జూపల్లి అనిల్ కుమార్ జూపల్లి ట్రస్టు ద్వారా జిల్లాలోని పాఠ శాలలకు, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించ దానికి ముందుకు వచ్చారని సాయి వర్మ డీఈవో దృష్టికి తీసుకె ళ్లారు. కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ అధ్య క్షులు కెవి రామచంద్రరావు, స్టేట్ వైస్ ప్రెసి డెంట్ డి.దావీదు, స్టేట్ సెక్రటరీ ప్రకాష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లేశ్వర రావు, మండల అధ్యక్షులు రాంబాబు, జిల్లా కౌన్సిలర్ శ్రీనివాస్, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో అర్జీల పరిష్కారం తప్పనిసరి

- పీజీఆర్ఎస్లో 156 అర్జీలు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : పీజీఆర్ఎస్లో నిర్ణయించిన సమయంలో పరి ష్కారం చూపాల్సిన అర్జీల్లో ఇంకా కొన్ని పెండిం గ్లో ఉండటం ప్రజల సంతృప్తిపై ప్రతికూల ప్రభా వం చూపుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహిం చిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్తో కలిసి ప్రజల అర్జీలను స్వీక రించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, అన్ని శాఖలు తమ పనితీరులో స్పష్టత, వేగం, బాధ్యత వహించాలని సూచించారు. అర్జీల పరిష్కార మార్గంలో ప్రజల సంతృప్తి స్థాయి పై రాష్ట్ర ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభి ప్రాయ సేకరణ జరుగుతోందని వెల్లడించారు. అందులో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు పరిష్కారం అయ్యే వాటి విషయంలో వ్యక్తిగత బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రజలకి మెరుగైన పౌర సేవలు అందించే క్రమంలో మెరు గైన పనితీరు చూపాలని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అసలైన మత్స్య కారులకు లైసెన్సులు జారీ చేయడంలో రెవెన్యూ శాఖ మరియు మత్స్యశాఖ సమన్వయం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం లైసెన్స్ అనుమతి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. అవసరమైన శిక్షణ కోర్సులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత కింద రైతులకు పెట్టుబడి సాయం నిధులు బుధవారం విడుదల కానున్న నేపథ్యంలో, ఈ కార్య క్రమానికి జిల్లా స్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలు ఎటువంటి అం తరాయం లేకుండా చేరేలా వ్యవస్థ పటిష్టంగా ఉం డాలని ఆమె అన్నారు. పెండింగ్ అర్జీలపై దృష్టి సారించి శాఖలవారీగా తక్షణ చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీ ఆర్వో టి సీతారామ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు భద్రతా కల్పించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు: భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టీయు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పిలుపుమేరకు కార్మికులకు జీవన భద్రత ఉపాధి భద్రత కల్పించాలని 12 గంటల పని విధానాన్ని రద్దు చేసి ఎనిమిది గంటలకనే దాన్ని అమలు పరచాలని భవన నిర్మాణ కార్మి కులకు బి.ఓ.సి బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తది తర డిమాండ్లతో కార్మిక హక్కులను కోసం స్థానిక కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కి మెమోరాండం సమర్పిం చారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈమని గ్రీష్మ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయమైన కార్మికుల డిమాండ్లను పరిష్కారం చేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా కార్మికుల ఐక్యంగా ఉద్యమిస్తారని హెచ్చరించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది నంబూరు శ్రీమ న్నారాయణ మాట్లాడుతూ ప్రజల జీవించే హక్కులను కాపాడాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12 పని గంటల పెంపు బానిస సమాజం విధానం అని ప్రజాసామిక భారతదేశంలో పౌరులు ఎన్ని గంటలు పనిచేస్తారని దాన్ని తిరిగి 12 గంటలుగా పెంచడం అంటే బానిస సమాజాన్ని తలపిస్తుందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడి గం చేస్తూ కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శిం చారు. ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్బు నాయకురాలు ఈమని మల్లిక మాట్లాడుతూ కార్మిక మహిళల పరిస్థితిని అత్యంత ధైర్యంగా ఉన్నదని , మహిళ కార్మికులు సమాన పనికి సమాన వేతనం పొందటం లేదని ఆవేదన చెందారు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు నాయ కులు పామర్తి సత్యనారాయణ, గెద్దం రవీంద్ర వెలిగట్ల శ్రీనివాస్, గణపతి, ఎలక్ట్రికల్ శ్రీనివాస్, పోసియా, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల హక్కులు - సేవలపై అవగాహన

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి సోమవారం జీవకారుణ్య సంఘం, స్వర్ణాంధ్ర వృద్ధా శ్రమాలను సందర్శించారు. వృద్ధులకు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. సంస్థలోని వృద్ధుల యోగ క్షేమాలు, భోజనం, అల్పాహార సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితులు గురించి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు ఆస్తి ఇచ్చి తరువాత నిర్లక్ష్యం ఎదురైతే, 90 రోజులలోపే ఆస్తిని తిరిగి పొందే న్యాయహక్కు ఉందని వృద్ధులకు తెలియ జేశారు. వృద్ధుల సంక్షేమం కోసం న్యాయ సంస్థ వివిధ ప్రభుత్వ విభాగా లతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు. వృద్ధులకు ఏ విధమైన సహాయం అవసరమైనా 15100 నంబర్కు కాల్ చేయాలని, లీగల్ వాలంటీర్లు వెంటనే స్పందిస్తారని శ్రీలక్ష్మి వివ రించారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేయగా, మధ్యాహ్నం సమయంలో వారికి స్వయం గా భోజనం, పళ్ళను అందించారు. ఈ కార్యక్రమంలో జీవ కారు ణ్య సంఘం ఈవో తారకేశ్వరరావు, డా.ఎన్.అశోక్ కుమార్, సూపరింటెండెంట్ రాజు, స్వర్ణాంధ్ర నిర్వాహకుడు గుబ్బల రాంబాబు, మెడికల్ ఆఫీసర్ పి.భవాని, ప్రేమ్ కుమార్, కె.నారాయణరెడ్డి, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, కోర్టు సిబ్బంది, లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - దేవరపల్లి : జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా సోమవార దేవరపల్లి శాఖ గ్రంథాలయం లో చిత్రలేఖన పోటీలు నిర్వ హించారు. గ్రం థాలయ అధికారి విజ్జు సత్య నారాయణ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో దాదాపు 200 మంది విద్యార్థులు చిత్ర లేఖను పోటీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వెజ్ సత్యనారాయణ మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు గ్రంథా లయ వారోత్సవాలు ఆఖరు రోజున బహుమతులు ప్రధాన చేస్తామని తెలి పారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి హర్షవర్ధన్ చైతన్య ఇంగ్లీష్ స్కూల్ భాష్యం స్కూల్ దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ కళాశాల ఆనంద్ ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు చెందిన విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో హుస్సే శంకరుడు గడ్డం చిరంజీవి రామరహిత పీఈటి జగదీష్ పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చాగల్లు : తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం కలవలపల్లి గ్రామానికి చెందిన ఇరగవరపు ఆంజనేయులు (మృతుడు) లారీ ఢీకొని మృతి చెందడం జరిగింది. దీనిపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం నాడు విజ్జేశ్వరం వెళ్లి పని చూసుకుని తిరుగు ప్రయాణంలో బ్రాహ్మణగూడెం శివారు దగ్గర ఎదురుగా వస్తున్న లారీ అతివేగంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న అతనిని ఢీకొనగా, మృతుడు అక్కడికక్కడే చనిపోవడం జరిగిందని తెలిపారు. మృతుని సోదరుడు సత్యనారాయణ ఫిర్యాదు మేరకు చాగల్లు ఎస్సై నరేంద్ర కేసు నమోదు చేసి మృతదేహాన్ని నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించి, దర్యాప్తు చేస్తున్నారనీ తెలియజేశారు.

ఆలయాల్లో కార్తీక శోభ

విశాలాంధ్ర - దేవరపలి : దేవరపల్లి మండలంలో అన్ని దేవాలయాలలో సోమవారం నాడు కార్తీక శోభ సంతరించుకుంది. పవిత్ర కార్తీక మాసంలో సోమవారం రోజు అతి పవిత్రమైన రోజు కావ డంతో తెల్లవారుజాము నుండి భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు దేవర పల్లి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరి దైవ దర్శనం చేసుకున్నారు ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు కార్తీకదీపం చెరువులో విడుదల చేశారు ఆలయ ప్రాంగణంలో గల ఉసిరి చెట్టు జమ్మి చెట్టు లకు పూజలు నిర్వహించారు దేవరపల్లి జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య ధ్యాన మందిరం లో గల ఒకే పానిపట్టంపై గల విగ్నేశ్వరుడు ఆది శంకరాచార్యులు మహా లక్ష్మి సరస్వతి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు దేవరపల్లి మండలం పల్లంట్లల్లో గల శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు దైవ దర్శనం చేసుకున్నారు ఆలయ అర్చకులు కాందూరి సాయికుమార్ స్వామి వారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ భక్తులకు విశేష ఏర్పాటు చేసింది మండలంలో లక్ష్మీపురం కురుకూరు త్యాజంపూడి ఎర్నగూడెం సంగాయగూడెం యాదవోలు కృష్ణం పాలెం రామన్నపాలెం గౌరీపట్నం గ్రామాలలో భక్తులు బారులు తీరి దైవ దర్శనం చేసుకున్నారు.

కార్తీక అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల

విశాలాంధ్ర - గోకవరం : మండలంలోని పలు గ్రామాలలో సోమ వారం జరిగిన కార్తీక అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరి రక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత స్థానిక డ్రైవర్స్ కాలనీలో దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారి దర్శించుకుని, ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గోక వరం మండలం తంటికొండ గ్రామంలోని అఖిలాండేశ్వరి జంబు కేశ్వర, స్వామి ఆల యం వద్ద జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకొని, తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలోని శివాలయం ఆలయాన్ని సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. భజన బృందానికి 1500 రూపాయలు, పారిశుద్ధ్య కార్మికులకు 1100 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆయా ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తోట లక్ష్మికి బండారు శ్రీనివాస్ ఆర్థికసాయం

విశాలాంధ్ర - అలమూరు : అలమూరుకు చెందిన తోట లక్ష్మి కిందపడి గాయపడటంతో నడుము ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ విషయం తెలుసుకున్న కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ఆమెకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఆర్థిక సాయాన్ని అలమూరు జనార్దనస్వామి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, చల్లా బాబి, వెంకటేశ్వరరావు, చల్లా వెంకటేశ్వరరావు, శిరిగినీడి పట్టాభి, కట్టా రాజు, దాసి మోహన్, ఎలుగుబండ్ల కనకయ్య, కోట వరలక్ష్మి, రాజాని సుబ్రహ్మణ్యం, వెంకటేష్, మేక కనకయ్య, బలగం శివ, కర్రి సత్యనారాయణలు ఆర్థిక సాయాన్ని తోట లక్ష్మికి అందజేశారు.

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

4వ రోజు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాల యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 4వ రోజు 17వ తేదిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రముఖ చిత్రకారులు మరియు ఉపాధ్యాయులు వీ చిన్న బాబు పర్యవేక్షణలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలు జూనియర్స్ విభాగం 6, 7 తరగతుల విద్యార్థులకు ఆదర్శ గ్రామం అనే అంశం పై సీనియర్స్ విభాగం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పర్యావరణం పరిరక్షణ అనే అంశం పై పోటీలు నిర్వహించుట జరిగినది. ఈ పోటీలలో స్థానిక పాఠశాలల విద్యార్థులు 130 మంది పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రం థాలయ ఉప గ్రంథాలయాధికారి ఇన్చార్జ్ ఖ కిషోర్, కార్యాలయ సీనియర్ అసిస్టెం ట్ వీ శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది. ా్యూ నాగేంద్ర కుమార్, చీమా ఫణీంద్ర కుమార్, ం వీర్రాజు, + దుర్గా ప్రసాద్, ఎ అరుణ కార్యాలయ సిబ్బంది ాా రాజు, ం సాయి వెంకట్రావు, విద్యార్థిని, విద్యార్థులకు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ అసోసియేషన్ మీట్లు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించు సబ్ జూనియర్ అసోసియేషన్ మీట్లు జ రుగుతుందని అసోయేషన్ అధ్యక్షులు గద్దె చంద్రశేఖర్ తెలిపారు ఆసక్తిగల విద్యార్థి నీ విద్యార్థులు జిల్లా అధ్యక్షులకు తెలియజేయాలని ఆయన తెలిపారు అలాగే ఒకటి ఒకటి 2011 తర్వాత జన్మించి ఉండాలని ఈ పోటీలో డైరెక్టర్ మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పేరం రవీంద్రనాథ్ అధ్యక్షతన జరుగుతాయని ఆయన తెలిపారు.

శ్రీ నేరేళ్లమ్మ ఆలయంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - యానాం : యానాం గణపతినగర్ బైపాస్ రోడ్‌లో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ నేరేలమ్మ అమ్మ వారి ఆలయము నందు దసరా ఉత్సవాలు ముగిం పు సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ నేరేళ్లమ్మఆలయ కమిటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఆలయ కమిటీ ప్రతి నిధులు పూజలు నిర్వహించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, యానాం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం శెట్టి రామ్మూర్తి, అర్థాన్ని దినేష్, శెట్టి బలిజ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నక్కల, పంపన వారి కుటుంబ సభ్యులు అయిన నక్కల చిన పైడియ, నక్కల రామారావు, నక్కల సత్యనారాయణ, నక్కల సుబ్బన్న, పంపన సూర్యనారా యణ, పంపన దుర్గారావు, లక్ష్మణరావు, మహిళలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పై అవగాహనా కల్పించండి

ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి మల్లవరం పం చాయతీలో ఉన్న గో హేమ వసంత ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేసిన ఆర్డియస్ విత్తనాల కిట్లను రైతులకి అందజేసిన ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం నియో జకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు. ఈ సందర్భంగా నూతనంగా ఎం పిక చేయబడిన ఐసి అర్పీలు మీ వంతు బాధ్యతగా ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహిస్తూ, రసాయనాలు వాడకాన్ని తగ్గించేలా రైతులకు అవగాహనా పెం చాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అధిక ప్రయోజనాలు కల్పించే దిశగా ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, ప్రకృతి రైతు ధూళిపూడి వెంకటరమణ, మాస్టార్ ట్రైనీ ధనలక్ష్మి, వాడపల్లి, భవాని, ఝాన్సీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు అన్నారు. సోమవారం మండలంలోని టి రాయ వరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కన్నబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జోకా అమృత మాట్లాడుతూ 17 శాతం కంటే తక్కువ తేమ ఉన్న ధాన్యం రైతులు ద్వారా గ్రేడ్ ఎ రకం క్వింటా రూ.2389, సాధారణ రకం రూ.2369 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. గోనె సంచులు, లేబర్, రవాణా ఖర్చులు కూడా రైతు ఖాతాలో ప్రభు త్వం జమ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు టి సుబ్బారావు, ఆర్ సత్యనారాయణ, ఏ వెంకట్రావు, కే అబ్బులు, లంపకలోవ సొసైటీ సీఈవో ఒమ్మి కృష్ణ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మణికంఠ, రైతులు పాల్గొన్నారు.

జాతీయ నవజాత శిశు వారోత్సవాలు - 2025

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "ప్రపంచ పూర్వకాల శిశు దినోత్సవం (17 నవం బర్)" సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోగనిరోధక విభాగ అధికారిణి డా. బి. శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి శ్రీదేవి మాట్లాడుతూ, 36 వారాలు (పూర్తి నెలలు) నిండక ముందే జరిగే ప్రసవాలు తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. ఇలాంటి గర్భిణులపై ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భధారణ సమయంలో అవసరమైన వైద్య పరీక్షలు, పోషకాహారం వంటి అంశాల్లో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. నవంబర్ 15 నుండి 21 వరకు "జాతీయ నవజాత శిశు వారోత్సవాలు %-% 2025" నిర్వహిస్తున్నట్లు డా. శ్రీదేవి తెలిపారు. ఈ ఏడాది కార్యక్రమం "ప్రతి శిశువు కోసం%-% ప్రతి స్పర్శలో జాగ్రత్త" అనే నినాదంతో జరుగుతుందని వెల్లడించారు. పుట్టిన శిశువు నుంచి 28 రోజుల వయస్సు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే తల్లి పాలు పట్టించడం అత్యంత ప్రయోజనకరమని, ఇందులో పోషకాహారం పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా ఉంటుందని వివరించారు. ఆశా, ఏఎన్ఎం కార్యకర్తలు ఈ వారంలో 28 రోజుల లోపు వయస్సు ఉన్న శిశు వులను సందర్శించి, వారి ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను తల్లులకు, కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. షమ్మి కుమార్, ధవళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డా. జి. రోహిత, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.